9-000271

Vol. XII
No. 1

26th July, 1976
(Monday)
4 Sravan, 1989 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

PAGES

Condolence Motion :

re : Demise of Sri T. Rajasekhara Reddy, M.L.A. .. 1-5

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

## THE
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
### Principal Officers:

| | |
|---|---|
| Speaker: | Sri R. Dasaratharama Reddy |
| Deputy Speaker: | Sri Syed Rahmat Ali |
| Panel of Chairmen: | 1. Smt. T. E. S. Ananda Bai |
| | 2. Sri Gamago |
| | 3. Sri Y. Venkata Rao |
| | 4. Sri N. Venkata Ratnam |
| | 5. Sri M. Nagi Reddy |
| | 6. Dr. B. Kalavati |
| Secretary: | Sri G. Ramachandra Naidu |
| Deputy Secretaries. | 1. Sri E. Sadasiva Reddy |
| | 2. Sri D. L. Narasimham |
| Assistant Secretaries. | 1. Sri M. Ramanadha Sastry |
| | 2. Sri S. Purnananda Sastry |
| | 3. Sri K. Satyanarayana Rao |
| | 4. Sri R. N. Sarma |
| | 5. Sri K. Kutumba Rao |
| | 6. Sri Md. Ghouse Khan |
| | 7. Sri T. L. Bala Ram |
| | 8. Sri M. Viswanatham |
| Chief Reporter: | Sri Habeeb Abdur Rahman |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Seventh Day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 26th July 1976.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

### CONDOLENCE MOTION

re : The demise of Sri T. Rajasekhara Reddy, M. L. A. Alampur Constituency.

Mr. Speaker:—I regret to announce to the House that Sri T. Rajasekhara Reddy, a Member of this House from Alampur Constituencay has expired due to heart attack at Hyderabad yesterday noon. I request the Leader of the House to move the Condolence Motion.

Sri J. Vengal Rao :—Sir, I beg to move :

"That this House places on record the deep sence of sorrow at the demise of Sri T. Rajasekara Reddy a member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family".

r. Speaker —Moved.

శ్రీ జె. వెంగళరావు :— మనందరికి చాలా విషాదకరమైన విషయం. శ్రీ రాజశేఖరరెడ్డిగారు అకస్మాత్తుగా నిన్న సికింద్రాబాదు గాంధీహాస్పిటల్‌లో హార్టు ఎటాక్ వల్ల పరమపదించారు. గత జనరల్ ఎలక్షన్‌లో వీరి అన్నగారు చంద్రశేఖరరెడ్డిగారు కూడా కేన్సర్ వ్యాధివల్ల మరణించారు శ్రీ రాజశేఖర రెడ్డిగారు రెండు సంవత్సరాల క్రితం ఆ నియోజకవర్గంనుంచి బై ఎలక్షన్‌లో ఎన్నిక అయ్యారు. వీరు మంచి కుటుంబానికి చెందినవారు. మంచి రైతు; కష్టపడి పనిచేసేవారు. రెండు సంవత్సరాలనుంచి నిర్విరామంగా పని చేసి ఆయన నియోజకవర్గపు ప్రజల చేత మన్ననలను పేరుపొందినటువంటి వ్యక్తి. చాలా మంచి వారు. చాలా మంచి స్నేహితులు. ఇటువంటివారు ఎం.ఎల్.సి. ఎలక్షన్‌లో చాలా ఉత్సాహంగా పని చేశారు. రెండు మూడు రోజుల క్రితం ఆయనను కలిశాము. ఉత్సాహంగా కనిపించారు. ఇటువంటివారు చనిపోవడంచాలా విచార

---

*An astirisk before the name indicates confirmation by the member.

కరమైన విషయం. రాష్ట్రశాసన సభకు ఇటువంటి మరణం చాలా విచారకరమైనది. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— శ్రీ రాజశేఖర రెడ్డిగారు మన హౌస్‌లో ముఖ్యంగా ఆయన నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి చాలా పట్టుదలగా మాట్లాడటం. రెండవది శాంగా ఉండి యీ నియోజకవర్గం నుంచి వచ్చారు. ఆ నియోజకవర్గ ప్రజల సమస్యలను సాల్వ్ చేయడంలో శ్రద్ధ వహించారు. ఆయన చాలా మంచి స్నేహపాత్రులు. ఆయిన అన్నగారు కేన్సర్ వ్యాధితో మరణించారు శ్రీ రాజశేఖర రెడ్డిగారి మరణం మనకే కాకుండా దేశానికి తీరని లోటు. చాలా మంచివారు ఈ విషయాలన్నీ మన ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారు చెప్పిన అభిప్రాయాలతో యేకీభవిస్తూ వారికుటుంబానికి నా తరపున మా పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నాను

Sri Ch. Parasurama Naidu (Parvathipuram):— It is a shocking piece of news that a colleague who was living with us, who was doing work along with us and was very well placed and rendering service to his Constituency very well, should leave us most surprisingly. It is not only a sad news but a matter of concern to all of us. I associated myself with the sentiments expressed by the Hon'ble Chief Minister and I request the Speaker to convey the most sincere condolences of this House.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (గూడూరు):— అత్యంతా దురదృష్టకరమైనటువంటి సంఘటన. శాసన సభ ఒకే టెరమ్‌లో యిద్దరు అన్నదమ్ములు శాసన సభ్యులుగా ఉన్నటువంటి వ్యక్తులకు జోహార్లు సమర్పించవలసిన పరిస్థితి యేర్పడింది. ఒకరి తర్వాత ఒకరు మరణించడం జరిగింది. ఒకే నియోజకవర్గం నుంచి యెన్నికయినటువంటి అన్నదమ్ములు చనిపోవడం దురదృష్టమైన విషయం. శ్రీ రాజశేఖర రెడ్డిగారు ఆయన నియోజకవర్గంలో ప్రజల సమస్యలు ఆకళింపుచేసుకొని వారి మన్ననలను పొందిన వ్యక్తి. శాంతి స్వభావం కల్గిన వ్యక్తి. ఆయన చనిపోవడం శాసన సభకు తీరనిలోటు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri A Sriramulu (Eluru) — Sir, we are really shocked to hear this sad news. A few days ago when I met him, he appeared quite hale and healthy. Sharing the feelings and sentiments of the Chief Minister, we express our profound sorrow and sympathy and convey our sincere condolences to the members of the bereaved family.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— మొన్ననే రాజశేఖరరెడ్డిగారు యీ ట్రెజరీస్ బెంచెస్ మీద కూర్చుని మంత్రులతో మాట్లాడటం చూశాను. ఆయన యే విధంగాను అస్వస్థతగా ఉన్నట్లు కనిపించలేదు. నాకు ఆయన మిత్రులు. చాలా ఉదారస్వభావము కల్గిన వారు. బహు మెత్తని మనస్సు

కల్గిన సహృదయులు. ఇది చాలా విచారకరమైన విషయము, ఈ మధ్యనే రెండు నెలలోగా కర్నూలు వెళ్ళినప్పుడు మమ్ములను అందరిని ఆయన యింటికి తీసుకువెళ్ళి యెంతో సహృదయంతో మాకు టీ ఇచ్చారు. ఆయన యింత త్వరలో మరణిస్తారనుకోలేదు. చాలా గట్టిగా ఉండి అక్కడ ఉన్నటువంటి దేవాలయాలు, అక్కడ పూజలు విషయంలో శ్రద్ధ వహించి యెంతో ఉదారంతో చూచిన వ్యక్తి. మంచి స్వభావము కలవారు మంచివారు ప్రపంచంలో అట్టే కాలం ఉండరనిపిస్తోంది. చాలా మిత్రులు. శ్రీ రాజశేఖరరెడ్డిగారు కోల్పోవడం చాలా విషాదకరమైన విషయము. వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని తెలియపరచుకుంటున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, చాలా విచారకరమైన విషయం. ఈయన అన్నగారు యింతకుముందే చనిపోయారు. అదే నియోజకవర్గం నుంచి శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఎన్నిక అయ్యారు. వీరు చనిపోవడం చాలా విచారకరం. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నా పార్టీ నుంచి వీరి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :— అధ్యక్షా కీర్తిశేషులు రాజశేఖరరెడ్డిగారు మా జిల్లా వారే. వారి అన్నగారి మరణం తర్వాత వారు యెన్నుకోబడి రెండు సంవత్సరాలు అయింది. ఈ స్వల్పకాలంతో వారు తమ నియోజకవర్గ ప్రజలకు చాలా సహాయం చేశారు. ఇటు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ యిటు ప్రజలకూ అనుకూలంగా ఉంటూ వారి అవసరాలు తీర్చడంలో నిర్విరామంగా కృషిచేసిన వ్యక్తి. చాలా మంచివారు. చిన్న వయసులోనే అకాలమరణం కావడం మనందరికి చాలా సంతాపకరమైన విషయం. ప్రత్యేకించి ఆ జిల్లాకు మిత్రులని చెప్పకతప్పదు. భగవంతుడి నిర్ణయాన్ని ఎవరూ కాదనే స్థితిలో లేము. వారి అకాల మరణానికి నా హృదయపూర్వక సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని నాపక్షాన నా గ్రూపు పక్షాన తెలియజేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— మూడురోజుల క్రితం కనిపించిన మిత్రుడు మరణించాడని వినడం చాలా హృదయ విదారకంగా ఉంది. నవ్వు ముఖంతో ఎప్పుడూ రైతులకు రైతాంగానికి సంబంధించిన విషయాలే చర్చిస్తూ ఉండేటటువంటి వ్యక్తి ఈనాడు మన కళ్ళముందులేకుండా పోయాడు. ముఖ్యమంత్రిగారుతోను, మంత్రులతోను కలుసుకుంటు తమ ప్రాంతంలోనే ప్రజలకు వసతులు సమకూర్చేందుకు కృషిచేస్తూ ఉండేవారు. ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విజయశిఖామణి (తిరుపతి) :— రాజశేఖరరెడ్డిగారు మొన్నటిరోజున బాగున్నావా అని నన్ను పలకరించారు. నేను ఎన్నికైన రోజులనుంచి వారి కుటుంబంలో ఒక సభ్యుడిగా మెలిగేవాణ్ణి. వారు హఠాత్తుగా మరణించడం మన సభకు, మన రాష్ట్రానికి, ముఖ్యంగా రైతు సోదరులకు లోటు అని భావిస్తున్నాను. రైతు సోదరులు కానీండి ఇతరుల యొక్క కానీండి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తూండేవారు. రాష్ట్ర రాజకీయాల గురించి గంటల తరబడి

మాట్లాడుతూ ఉండేవారు సహృదయులైన ఒక రాజకీయవేత్తను మనం కోల్పోయాము. వారి కుటుంబానికి నా హృదయ పూర్వకమైన సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ డి. మునుస్వామి :— మిత్రులు కీ. శే. రాజశేఖరరెడ్డిగారు రెండు సంవత్సరాల క్రితం బై ఎలక్షన్‌లో ఎన్నికైనప్పటి నుండి నాకువారి స్నేహం లభించింది. నేటి వరకూ నాతో ప్రాణమిత్రులుగా ఉండేవారు. శాసన సభ్యులుగా ఎన్నికైన తర్వాత ప్రజలపట్ల, బీదలపట్ల, వారుచేసినసేవ చాలా అపూర్వమైంది. చాలా మంచి మిత్రులు, సహృదయులు నిన్న ఆకస్మికంగా మరణించినందుకు చాలా విచారించాము. నిన్న నేను వారిని ఆస్పత్రిలో చూచినప్పుడు అందరూ ఎలా ఉన్నారని విచారించారు. కాని డేంజరు కాలం దాటిపోయింది 10 నిముషాలు దాటిన తర్వాతనే మరణించారన్న వార్త అందించారు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపూర్) :— శ్రీ రాజశేఖరరెడ్డిగారి అకాల మరణం అందర్ని దిగ్భ్రాంతి పరచింది. మూడురోజుల క్రిందట సభ్యులందర్నీ కలుసుకున్నారు, వారు మంచి రైతు. వారి అన్నగారు, వీరు 5 సంవత్సరాలలోనే ఎన్నికై చనిపోవడం హౌసుకు చాలా విచారకరమైనవిషయం. వారు ఎన్నికైన రెండు సంవత్సరాలలో ఒక కాలేజి ప్రారంభించారు. దానికి ఒక భవనం యిచ్చారు. వారు త్యాగబుద్ధిగలవారు. తమ నియోజకవర్గంలో కావలసినవి అన్నింటిని సాధించడానికి ఎంతో కృషి చేస్తూ ఉండేటువంటి వ్యక్తి. వారి మరణం చాలా విచారకరం, నా హృదయ పూర్వకమైన సానుభూతిని తెలియజేస్తు వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. బి తిరుమలయ్య (వికారాబాద్) :— శ్రీ రాజశేఖరరెడ్డిగారు మూడు నాలుగురోజులు ఏ వాఖానాలో ఉండి పోయారు. ఆయన అకాలమరణం మన హౌసుకు చాలాలోటు. 40 సంవత్సరాల వయస్సులోనే పోవడం చాలా దురదృష్టకరమైన విషయం మన రాష్ట్రానికి, ఆయన మరణానికి నా సానుభూతిని అందజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని అందజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ వెంకటరెడ్డి :—శ్రీరాజశేఖరరెడ్డి రైతు కుటుంబంలో పుట్టారు. వారు శాసనసభలో రెండు సంవత్సరాలే ఉండినారు. వారి అకాల మరణానికి నేను చాలా బాధపడుతున్నాను వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— సంతాప సూచకంగా సభను వాయిదా వేయమని కోరుతున్నాను.

Mr. Speaker :— I fully associate myself with the sentiments that have been expressed by the Leader of the House and the Hon'ble members. I had known Sri T. Rajasekhar Reddy for a few years past. He was a gentleman, and one of the most influential gentlemen of the district. He was also a strong party man, a good host, taking lot of interest in gardening and other activities and he was taken for granted healthy for all practical Purposes. Suddenly he fell ill day-before-yesterday and died suddenly yesterday at about 2 or 3 p. m. when Doctors had said that he is probably beyond danger, and there is chance of recovery. I express my sincere condolences to the members of the bereaved family and request the Hon'ble members to stand in their seats for two minutes and observe silence as a mark of respect for the departed soul.

The question is :

"That is House places on reeord a deep sence of sorrow at the sad demise of Sri T. Rajasekhara Reddy, a member of the Andhra Pradesh Legislative Assembly and conveyas its deep sense of sympathy to the members of the bereaved family".

(The motion was adopted nem-con all members standing).

Mr. Speaker :— The House now stands adjourned to meet again tomorrow at 8-30 a.m.

(The House then adjourned at 8-50 a. m. to meet again at 8-30 a. m. on the 27th day of July, 1976.)

---